

# వెలుగు

గౌరి హాల్లో ప్గానే గడియారం మూడు కొట్టింది. పరుగు పరుగున రావటం మూలాన ఆమె ముఖంనిండా అక్కడక్కడ ముత్యాల్లాంటి బిందువులు నిలిచి, శీతంకాలంనాటి ఉదయం నిద్రలేచి అప్పుడిప్పుడే విచ్చుకుంటున్న గులాబీని జ్ఞప్తికి తెచ్చాయి. అనుమానం కలిగి తన చేతి గడియారం చూసుకుంది. రెండు మూడు నిముషాల వ్యత్యాసంతో రెండూ ఒకే కాలాన్ని సూచించాయి. త్వర త్వరగా ముందు పేషెంటున్న బల్లదగ్గరకు వచ్చింది.

"ఆలస్యమైందికదూ ?....ఇందాకా సర్జన్ వచ్చి పోయాడు నీ గురించి అడిగాడు కూడా" అని పలకరించింది దేవకి.

"అవును. ఏదో డెలివరీ కేసుంటే వెళ్ళక తప్పిందికాదు" అంటూ తన పనిలో మునిగి పోయింది.

సర్జన్ వచ్చిపోతే తనకేం ? వయ్యారంగా నిలబడి ఒక్క చిరునవ్వు నవ్వితే అతను మంచులా కరగిపోయి తనెందుకు వచ్చింది మర్చిపోతాడు. ఈ రహస్యం ఇద్దరికీ తెలిసినా, ఒకరికి తెలియనట్లు మరొకరు నటించాలి. ఆ హాల్లో ఖరదైన మంచాలు రెండు వరుసలుగా అమర్చబడివున్నాయి. రకరకాల మనస్తత్వాలలో చిక్కు సమస్యలు సృష్టిస్తున్న ఆ రోగులందరికీ అనుగుణంగా నడచుకోగలిగిన తను ఈ ఒక్క సర్జన్‌ను సమ్మాళించలేదా ఏమిటి ?

పక్కనేవున్న మంచంమీద రోగి మూలుగు వినబడగానే గౌరి ఆశ్చర్యంతో వెనక్కి తిరిగి చూసింది.

"దేవకీ!....ఇది కొత్త పేషంటా ?' అనడిగింది.


'అవును — పాత పేషంటుకు బాగా నయమైందిగా! అందుకని ఒంటిగంటకు డిస్చార్జి చేశారు. రెండు గంటలకు కొత్త పేషంటు రెడీ" అని నవ్వింది దేవకి.

గౌరి ఆమెకేసి చూసింది. తలకు, చేతులకు కట్లు — నుదుటిమీద, గెడ్డంకింద చిన్న చిన్న బాండేజీలు — ఆమెకు దరిదాపు అరవై ఏళ్ళుంటాయి. మధ్య మధ్య సన్నగా మూలుగుతోంది. గౌరి దేవకికేసి ప్రశ్నార్థకంగా చూసింది.

"లారీ ప్రమాదం — వెంట్రుకవాసిలో తప్పింది. ప్రాణాలో పూర్తి కావలసిన కథ ఈ ఘట్టంలో ఆగింది....' అంది దేవకి.

గౌరి ఆ ముసిలావిడకేసి మరోమారు పరీక్షగా చూసింది. ఏడు ఏళ్ళులంగా కదలకుండావుంటే

బొంబాయి ఆంధ్ర మహాసభవారు జరిపిన పోటీలో రెండవ బహుమతి పొందిన కథ.



అట్టడుగునవున్న వస్తువులు స్పష్టంగా కని పిస్తాయి. కాని చిన్న చిన్న కెరటాలు కదలితే కింద వస్తువుందని తెలిసినా 'ఫలానా' అని నిర్ణ యించలేము. అలాగే గౌరి మెదడులో అలలు కది లాయి కాని, ఆ ముసలావిడను గుర్తు పట్టలేక పోయింది.

"ఆమెకు బంధువు లెవరూ లేరా ? . . . . ఎవరు తీసుకొచ్చారిక్కడకు ?'

దేవకి ఆశ్చర్యంతో చూసి కనురెప్పలు రెండు పొర్లు పైకి, కిందకు కదిపింది.

"అలా గుచ్చి గుచ్చి అడుగుతున్నావు. . . ఆమె నీకు తెలుసా ?'

"ఎక్కడో చూసిన జ్ఞాపకం — అది భ్రమ కావచ్చు—'

'ఎవరో దారినపోయే బాటసారి మహారాజు కనిక రించి కారులో తీసుకొచ్చాడు. ఆ లారీ డ్రైవర్ని పోలీసులు విందుకు తీసుకుపోయారు—"

ఆ తరువాత అయిదునిమిషాలు నిశ్శబ్దం—

వెను వెంటనే అడుగుల చప్పుడు—

"మా అమ్మ ఏ బెడ్‌లోవుంది ?" అనరుస్తూ వచ్చాడా యువకుడు.

"గట్టిగా అరవకండి—అక్కడే !' అంది దేవకి.

అతను మంచం దగ్గర కూర్చుని ఆ వృద్ధు రాల్ని ఆపాదమస్తకం ఆప్యాయంగా చూశాడు. చేతులు అందుకుని ప్రేమతో చెంపలకు చేర్చు కున్నాడు. అతని కళ్ళల్లో నీరు నిలిచింది.

గౌరి శిలాప్రతిమలా నిలబడిపోయింది. కుదు పుతో చెలరేగుతున్న అలలు అలసి నిద్రపోయాయి. నీటికి నిశ్చలత చేకూరింది. . . .

"అవును. . . .సందేహంలేదు. . . .అతను రఘు!' అని నిర్ణయించుకుంది గౌరి.

"సిస్టర్ ! ప్రమాదమేమీలేదుకదా ! . . . . . నేను ఇంటికి వచ్చేసరికి ఈ సంగతి తెలిసింది. పరుగు పరుగున వచ్చాను. . . ."

గౌరి భయంతో పారిపోతున్న చిరునవ్వును పెది మలమీదికి తెచ్చుకుంది.

"మరేం భయంలేదు. . . .వృథాగా కంగారు పడకండి—ఇందాకా డాక్టరువచ్చి పూర్తిగా పరీక్షించి చూశారు. అదృష్టంకొలది బతికింది.

"అసలీ ప్రమాదం ఎలా జరిగింది ? అమ్మ బయటకు రానేరాదే!"

దేవకి తెలిసినంతవరకు వివరించింది.

'ఆ లారీ డ్రైవర్ని తప్పకుండా శిక్షిస్తారు. మీరు బాధ పడకండి—'

ఆక్షణంలో మనిషికావలసింది, ఆత్మబలం. ఎదురుగా తల్లి గాయాలతో స్పృహ లేకుండా పడి వుంది. ఆమె కాస్త తెలివి రాకుండావుంటే బాగుండు ననుకుంటాడు కొడుకు. అంతటితో ఆగడు. ఈ ప్రమాదానికి కారకులైన వ్యక్తులమీద పగ తీర్చుకో వాలన్న కోరిక అదుపు లేకుండా కలుగుతుంది. అతన్ని హతమార్చాలనుకుంటాడు. . . .కాని నిజా నికి ఏమీ చేయలేడు. ఈ మనస్తత్వపు మార్పుల్ని అనుభవంమీద అర్థం చేసుకున్న దేవకి లారీ డ్రైవర్ని తప్పకుండా శిక్షిస్తారని ధైర్యం చెప్పింది.

రఘు నవ్వాడు.

"పాపం ! అతన్ని ఏం బాధపెడతాం ? అతను మాత్రం అమ్మను చంపాలనుకున్నాడా ? పొరపాటు జరిగిపోయింది. దన్నడిగితే అతన్ని దండించి లాభం లేదు. అంతకంటె క్షమించి వదిలేస్తే అతనిలో మానవత్వం నశించు కాకుండా నిలిచివుంటుంది."

నర్సు లిద్దరూ అతని మాటలు ఆశ్చర్యంతో విన్నారు.

మరో అరగంట అక్కడే కూర్చుని తల్లి కళ్ళు తెరుస్తుందేమోనని చూశాడు. ఫలితం లేకపోయింది.

"సిస్టర్ ! . . . .నేను ఓ పనిమీద త్వరగా వెళ్ళాలి. మీరు దయవుంచి అమ్మను బాగా కని పెట్టుకునుండండి. . . . నాగురించి అడిగితే వచ్చిపోయానని, తిరిగి ఏడుగంటలకు వస్తానని చెప్పండి. . . .అన్నట్టు నా పేరు రఘు— ఆ పేరు తోనే అమ్మ కలవరిస్తోంది—'

అతను గబగబ నడచి వెళ్ళిపోతుంటే రాతి బొమ్మలా చూస్తూ నిలబడింది రాధ.

దేవకి భుజంమీద చేయివేసి కదలించింది.

"పెళ్ళికాలేదనుకుంటాను. . . . [illegible] ? . . . భగ్నప్రేమికుడు కావచ్చు—' అని విరగబడి నవ్వింది.

"ఆ అనుమానం నీకెలా కలిగింది ?' అనడి గింది గౌరి.

ని ముఖంలో మార్పులు చూశాక—'

గౌరి ఆమె నిర్ణయాన్ని ఖండించలేదు.

అహంకారం—అసహ్యత—పశ్చాత్తాపం అన్నీ జెండాలుపట్టుకుని గెలుపు మాదే!" నని అట్ట హాసంగా నవ్వాయి.

"అతని పేరు రఘుట! . . . .ఆ సంగతి నాకు తెలియదు గామోలు!" అని పళ్ళు పటపట కొరికింది.

*  *  *

ఆరేళ్ళ క్రితం గౌరి శ్రీమంతుడి ముద్దు కూతురు. చీకూ, చింతా లేకుండా, భావి జీవితం గురించి వ్యూహాగానాలు చేస్తూ, ఇంటరు చదువుతోంది.

విజయపురి కొండలు అక్కడికి మూడు మైళ్ళ దూరంలో వున్నాయి. చిన్న చిన్న శిఖరాలగుండా పోయే సరళరేఖ గీస్తే, భూమికి సమాంతరంగా వుంటుంది కొన్నివందలసంవత్సరాలక్రితం ఆ కొండల్లో గుహలు దొలిచి బౌద్ధ భిక్షువులు నివసించేవారు ఆ చుట్టుపక్కల పల్లెజాతిప్రజలు నివాసం ఏర్పరచుకున్నారు. కొండమీద కురిసే వాన క్రమంగా కిందకుప్రాకి, నిర్మలాకాశాన్ని ఆవరించు కునే మబ్బుల్లా, నేలను ఆక్రమించి పిల్ల కాలువలా పారుతోంది—అరుగురు విద్యార్థినులు కలిసి ఈ దృశ్యాన్ని చూసేందుకు "పిక్‌నిక్" బయలు దేరారు.

కొండ దిగువున కారు నిలిపి పైకి వెళ్ళారు. కొన్నివందల సంవత్సరాలనాటి సంస్కృతి — ఆచార వ్యవహారాలు—సర్వారిష్టాలకు మూలకారణం "కోరిక"న్న బౌద్ధమత సూత్రం—రాతి తలగడలు అన్నీ చూస్తూ, చాలా దూరం వెళ్ళారు అందులో ఐదుగురికి చరిత్రకు సంబంధించిన ఏ విషయ మైనా అమితాసక్తి—ఒక్క గౌరి మాత్రం 'ఈ చీకటి గుహల్లో చూసేందు కేముంది ?" అని విసుక్కుంది కొంతదూరం వెళ్ళాక కాళ్ళు సత్యాగ్రహంచేసి కదలటం మానుకున్నాయి

"ఇంక ఒక్కడుగు కూడా నేను ముందుకు వేయలేను. మీరు వెళ్ళిరండి — ఇక్కడ మీ కోసం వెయిట్ చేస్తాను' అని ఓ బండరాతిమీద చతికిల పడింది.

"పిల్లేదు—ఏ పెద్దపులో ఎత్తుకుపోతుంది ? అప్పుడు మీవాళ్ళకి మేం ఏంజవాబు చెప్పగలం?" అన్నారు ఐదుగురూ ఒక్కసారిగా

"నేను గౌరిని. అంటే పార్వతి నన్నమాట పులి నన్నేంచేయదు నా వాహనం! పిడుగు పడ్డా అక్కణ్ణుంచి కదలనన్నభావం ఆమె కంఠంలో ధ్వనించింది. మిత్రబృందం కొంతసేపు వాదించి విసుక్కుని పైకి కదలిపోయింది. అరగంట గడ చింది — కాళ్ళను తడుపుతూ పోతున్న ఓ సన్నటి నీటిపాయదల్ని చూస్తూ కూర్చుంది — కాని ఎంత కాలం అలా . . . .?

గంట గడచింది.

మిత్రబృందం తిరిగి రాలేదు.

గౌరి కంగారుపడింది. నిజంగా, ఏ గుహలోనో నక్కివున్న క్రూరజంతువు మీదపడి అందర్నీ తినేసిందేమో! ఆ తలపు రాగానే ఆమె గడగడ లాడింది. ఏం చేయటానికి పాలుపోలేదు. నెమ్మదిగా పైకి నడవ సాగింది ఇరవై నిమిషాలు తిరిగాక బయలుదేరినచోటికే వచ్చింది

ఇరువైపులా అగాధమైన లోయలు ఎడ తెరిపి లేకుండా ప్రవహిస్తున్న జలప్రవాహపు ధ్వని తప్పించి అంతా నిశ్శబ్దంగావుంది భయంతో గుండెలు గబగబ కొట్టుకున్నాయి చరచర కిందకు దిగి రాసాగింది పదినిమిషాలు గడిచాక బయలుదేరిన చోటికే వచ్చేసరికి సహనం నశించింది

ఆనాటికి ఇల్లుచేరుకోటం కల్లనిపించింది.

ఆ సమయంలో రఘు కనిపించాడు

అతను బి ఏ సీనియర్ చదువుతున్నాడు.

కాలేజీలో గౌరిని ఎరుగనివారుండరు.

గుండ్రటి ముఖం, చిలిపిగా, అమాయకంగా నవ్వే కళ్ళు వెన్నెల అద్దుకున్న చెంపలు — సౌంద ర్యాన్ని రాసుకుని మెరసిపోతున్న శరీరం — గట్టిగా గాలి వీస్తే కందిపోయే మృదుహస్తాలు. చెవుల్ని కప్పేసి చెంపలవరకూ వ్యాపించిన జుత్తు — నిండుగా అమరిన అర్ధచంద్రాకారపు బొట్టు — ఓ చిన్న కెరటంలా నడక — బ్రహ్మ ఆమెను సృష్టించేం దుకు ఎంతకాలం వ్యయం చేశాడో మరి!

పరిమళంబరువుతో వికసించిన గులాబీ.

స్వచ్ఛతతో నవ్వుతున్న మల్లెపువ్వు.

అలాంటి గౌరిని ఎరగనివారుండరు.

"మరిలా ఎక్కడకు వచ్చారు ?' అనడిగాడు రఘు.

గౌరి ఏడుపు దిగమింగి జరిగినదంతా వివరించింది

రఘు ఫక్కున నవ్వాడు.

'మీరేం భయంలేదు. ఈ కొండలు నేను లక్ష సార్లు ఎక్కి దిగాను. నావెంట రండి. మీ స్నేహితు రాళ్ళు కింద గుమిగూడి మీగురించేగామాలు కంగారు పడుతున్నారు. భలేవారే!' అంటూ ముందు నడిచాడు. గౌరి అతన్ని వెంబడించింది. నడవగా, నడవగా ఆమె తనతప్పిదం తెలుసుకుంది కుడి వేపు తిరిగేందుకు మారుగా ఎడమవేపు తిరిగి నందున భూమి గుండ్రంగా ఉందని, ఎవరూ అడక్కుండానే, రుజువు చేయవలసి వచ్చింది. ఒక చోట, కాలుమోపిన కటికరాయి ఆమెను నేల పడ ద్రోయటానికి ప్రయత్నిస్తే, రఘు చేయి అందించి ఆదుకున్నాడు

బృందాన్ని కలుసుకుని గండం గడిచి బయట పడ్డందుకు అందర్నీ కావలించుకుంది. రఘుకేసి కృతజ్ఞత నిండిన కళ్ళతో చూసి కారులో కదలింది.

అందంగా ఉన్నంత మాత్రాన అబ్బాయికి, అమ్మాయికి మధ్య అనురాగం జనించదు పరస్పరాకర్షణ పుట్టదు అందు కేదైనా చిన్న సంఘటన నాందీ ప్రస్తావన చేస్తుంది దాని ఔచిత్యం— పర్యవసానంలో దానికున్నబాధ్యత ఇవేమీ ప్రశ్నింప దగ్గవి కావు అదొక మహా ప్రవాహం లాంటిది. మానవుడు మేధస్సుతో నిర్మించిన ఆనకట్టలు — ప్రకృతి అడ్డంగా నిలిపిన వృక్షాల వరుసలు, రాతి గుట్టలు— మిట్టపల్లాలు— ఏవీ దాని కడ్డు రాలేవు. పృథివి చేతులు బారచాపి ఆపలేదు. అలా ప్రవహించి ప్రవహించి, శాంతించి సముద్రంలో కలిసి పోతుంది

ఒకే కాలేజీలో రఘు, గౌరి చదువుతున్నారు. తరుచు కాకపోయినా, అప్పుడప్పుడు ఒకరినొకరు చూసుకోటం జరిగేది అతని రూపు రేఖలు, గంభీరత్వం పొదిగిన కళ్ళు చూసి ఆమె ఓ క్షణం ఆశ్చర్యపడి, మరో నిముషందాకా ఆ రూపాన్ని కళ్ళముందు చూడగలిగి ఉండవచ్చు మరుక్షణం అతను స్మృతిపథంనుండి తొలగిపోతాడు మరో సారి అతను కనిపించేవరకూ తలపు రాదు అంటే వ్యూహాచిత్రం నిర్జీవమైంది అలాగే అతను కూడా పాలరాతి విగ్రహంలా ఉన్న గౌరిని చూసి మనసుపడి ఉంటాడు. కాని ఆమె దృష్టిపథం నుండి దూరమయ్యేసరికి మర్చిపోతాడు అంటే నీటిలో కృత్రిమంగా కదలిక కలుగలేదన్నమాట

ఈ భిన్న ధ్రువాలను ఒకానొక సంఘటన దగ్గరకు తీసుకొచ్చి కొన్ని నిముషాలు ఒకరితో మరొకర్ని మాట్లాడించి, మనసులో ఉన్న అభిప్రాయాల్ని, మబ్బుల ముసుగుతో చందమామలా కాక, స్పష్టంగా తెలుసుకోమంది నిశ్చల జలంలో సహజమైన కదలిక కలిగింది నీరు పాల వారం భించింది వేగాన్ని అందుకుంది

గౌరి, రఘులు తరువాత ఎన్నోసార్లు కలుసుకున్నారు మాట్లాడుకున్నారు. అభిరుచులు చర్చించుకున్నారు. మనసులు విప్పి కవిత్వం చెప్పుకున్నారు

అలా రెండు నెలలు గడిచాయి.

'ఈ నా ప్రవర్తనకు—నాలో కలుగుతున్న మార్పుకు అంతరార్థం ఏమిటి ?' అని ప్రశ్నించుకుంది గౌరి. ఆత్మ పరిశీలన చేసుకుంది చివరకు రఘును తను ప్రేమిస్తోందని నిర్ధారణ చేసుకుంది. అతని స్థితిగతులు, వంశ మర్యాదలు గురించి ఆమె ఆలోచించలేదు. ఎలాగైనా తండ్రిని ఒప్పించి అతన్ని వివాహం చేసుకోవా లనుకుంది.

ఓనాడు గౌరి లాబరేటరీ వదలి బయటకు

---

ఒకకుర్రాడు తనస్నేహితుని ఇంటికి పోయినప్పుడల్లా అతని నాయనమ్మ భగవద్గీతను విడవకుండా చదువడం చూసి స్నేహితునితో:—

ఒరే! రోజూ మీ నాయనమ్మ ఎందుకురా, అలా పుస్తకం విడువకుండా చదువుతుంది.

రెండవ:— మా నాయనమ్మ తన "ఫైనల్" పరీక్షలకు ప్రిపేర్ అవుతోందిరా.

పి. రామజోగారావు (బొబ్బిలి)

---

తన్నేసరికి పీడ కావచ్చింది. ఫిజిక్స్ ప్రాక్టికల్స్ అంటే ఆమెకు వళ్ళుమాలిన భయం. ఆ భయంతో సగం సగం సరిగ్గా వచ్చే ప్రయోగాల్ని కూడా పూర్తిగా తగలేసేది ఆమె లెక్క ప్రకారం నీటి తారతమ్య సాంద్రత ఒకటి కాదు మూడు! .. బోయిలు సిద్ధాంత ప్రకారం వాయుపీడన శక్తి, ఘనపరిమాణం సమానంగా ఉంటాయి .... ఆనాడు డిమాన్‌స్ట్రేటరు విసుక్కుని, కోపంతో సరైన ఫలితం వచ్చేదాకా ఇంటికి వెళ్ళకూడ దన్నాడు. ఎలాగో ఒకలాగ ముగించి బయట పడింది.

కాంపౌండు దాటి వచ్చి ఆకాశంకేసి చూసింది మబ్బులు త్వర త్వరగా బిందెలతో, కడవలతో నీరు తెచ్చి గంగాళాన్ని నింపుతున్నాయి విభ్రమత్తుతో, నెమ్మదిగా నడుస్తున్న మేఘాల్ని భయపెట్టేందు కెవరో కత్తిని తళుక్కు మనిపిస్తున్నారు చలి గాలి హాయిగా వీచింది. గౌరి గబగబ అడుగులు వేయసాగింది. అకాలవర్షం కావటం మూలాన రక్షణ సాధనా లేవీ తెచ్చుకోలేదు. వాన తరుము కొచ్చింది ఆనాడే కొత్తగా కట్టుకున్న కాశ్మీర్ సిల్కు ఎక్కడ తడిసిపోతుందో నన్న భయం ఓవంక .... గంగాళం నిండగానే మబ్బులన్నీ కలిసి దానికి చిల్లులు పొడిచేసి అట్టహాసంగా పిడుగులు పడ్డట్టు నవ్వసాగాయి.

టపటపమని వాన మొదలైంది.

పూర్తిగా తడిసేముందు ఓ యింటి అరుగెక్కి నిలబడింది. పది నిమిషాల్లో, ఎలా వచ్చిన వాన అలాగే పోతుందని ఆమె అనుకుంటే అది పొరపాటు. మరింత ఉధృతమైంది. నీటి బిందువులు సైన్యాన్ని పోగుచేసుకుని ప్రవాహంగా మారి తెలియని గమ్యస్థానంవేపు కదలిపోతున్నాయి. గౌరి కూడా తొందరై ఆమెను వేధించింది. ఇంక ఆ అరుగుమీద నిలబడి లాభంలేదు. నెమ్మదిగా తలుపు తట్టింది. తెరుచుకున్నాయి.

'ఓ! .... మీరా? .... రండి! .... రండి! ....' అన్నాడు రఘు

గౌరి విస్తుపోయింది. ఎదురుగా ఆజానుబాహువుగా నిలబడ్డ అతన్ని చూసి సిగ్గుపడుతూ లోపలి కొచ్చింది.

'చాలా సేపట్నుంచి అరుగుమీద నిలబడున్నాను. వర్షం తగ్గాక వెళ్లిపోదా మనుకున్నాను కాని, తగ్గే సూచనలు లేవు. మీ ఇల్లని తెలిస్తే సరాసరి ఇంట్లోకి వచ్చేద్దును' అంది కుర్చీలో కూర్చుంటూ.

'మనసులు ఒకటైనప్పుడు కలుసుకుందుకు అవకాశాలు వాటంతటవే వచ్చిపడతాయి .... ప్రాక్టికల్స్ ముగించుకుని వస్తున్నా రనుకుంటాను.'

గౌరి ఆశ్చర్యంతో 'ఆ సంగతి మీ కెలా తెలుసు?' అనడిగింది.

'అంతేకాదు. మీరు ఒక్క ప్రాక్టికలు కూడా సరిగ్గా చేయరని తెలుసు. రిజల్ట్సు వచ్చే సూచనలు కనపడగానే కంగారుపడి సున్నా చుట్టేస్తారు'

ఇద్దరూ నవ్వుకున్నారు

ఎన్నో మాట్లాడుకోవాలనున్నా, ఎలా మాట్లాడాలో, ఎలా ప్రారంభించాలో ఇద్దరికీ తెలియ లేదు

'అన్నయ్యా! .... ఎవరది?' అంటూ ఓ పదహారేళ్ల అమ్మాయి అక్కడకు వచ్చింది ఆమె చేతి కర్ర సాయంతో, అడ్డంకు లెక్కడున్నవి తెలుసుకుంటూ, జాగ్రత్తగా వచ్చి రఘు పక్కన కూర్చుంది ఆ అమ్మాయి ఎంతో అందంగా ఉంది అవయవాలన్నీ ఖచ్చితంగా అమరాయి. ప్రతి కణంలోంచి యవ్వనం తొంగిచూసి చిరునవ్వు నవ్వుతోంది గౌరి అర్థం చేసుకుంది. ఆమెకు కళ్ళు లేవు.

'గౌరి! .... ఈమె నా చెల్లెలు .... ఈమె గౌరి! ఇద్దరం ఒకే కాలేజీవాళ్ళం!' అని పరిచయం చేశాడు రఘు

రఘు చెల్లెలు 'నమస్తే!' అని చేతులు జోడించింది గౌరి కూడా నమస్కరించింది.

'గౌరి! .... చెల్లాయికి కళ్ళు లేవు నువ్వు నోటితో 'నమస్తే' అంటేనే కాని ఆమెకు తెలియదు.

గౌరి పొరపాటుకు నాలిక కొరుక్కుంది.

అయిదు నిమిషాలు ఎవరూ మాట్లాడలేదు.

రఘు చెల్లెలు నెమ్మదిగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

వచ్చే వారం

## సబల

మధురాంతకం రాజారాం

'చెల్లాయి ఎంత అందంగా ఉందో చూశావా గౌరి? .... కాని, పాపం, కళ్ళు లేవు! ప్రపంచంలో ఉండే సౌందర్యాన్ని చూసి ఆనందించే అదృష్టం ఆమెకు లేదు. నలుగురూ వర్ణిస్తే విని 'అలా ఉంటుంది గామోలు!' అని వూహించుకుని తృప్తిపడవలసిందే! .... పన్నెండేళ్లప్పుడు మెరపుకు దృష్టి పోయింది. ఆనాటినుండి నాకు మరీ సన్నిహితురాలైంది కంటికి రెప్పలా కాపాడుతూ వస్తున్నా ఆమె భవిష్యత్తును ఏవిధంగా నిర్ణయించాలో నాకు తెలియటంలేదు. కళ్ళు ఉంటే పెళ్లి చేయొచ్చు .... గుడ్డిదాన్ని ఎవరు చేసుకుంటారు? అథవా అందానికీ డబ్బుకు ఆశపడి చేసుకున్నా, మనస్ఫూర్తిగా ఏ మగవాడూ ప్రేమించలేడు అంతేకాదు .... అలా కళ్ళులేని పిల్లను పెళ్లిచేసుకుంటానని ముందంజ వేసే వాడిలో ఏదో లోపం ఉండి తీరుతుందని నమ్మకం'

రఘు ఆగి గౌరి కళ్లల్లోకి చూశాడు.

రఘు తల్లి రెండుకప్పులతో కాఫీ తీసు కొచ్చింది.

'అమ్మా! చెల్లాయి ఏం చేస్తోంది? .... దాన్ని కూడా రమ్మను.'

'ఏమోరా! .... అది రానంటోంది.'

'ఎందుకని?' అనడిగింది గౌరి.

'నువ్వేమీ అనుకోకు. దాని తత్వమే అంత. నువ్వు తిరుగు నమస్కారం పెట్టలేదన్న కోపం కావచ్చు' అని నవ్వసాగాడు రఘు

గౌరి ముఖం చిట్లించి 'ఈ గుడ్డిదాని కింత గీర్వాణమా?' అనుకుంది

మొదటిసారిగా ఆమె ఆ కుటుంబాన్ని అసహ్యించుకుంది. రఘు ఆమె ముఖంలో కదులుతున్న భావాల్ని చూస్తూ ఏవేవో నిర్ణయాలు చేసుకుంటున్నాడు.

బయట వర్షం కురుస్తూనే ఉంది

'కాని ఆమెను ఎంతకాలం ఇలా సంరక్షించగలరు? మీ సుఖానికి ఆమె అడ్డు వస్తూనే ఉంటుంది. మనం మానవులుగా జన్మించినందుకు కొంతైనా సుఖపడవద్దా?' అనడిగింది గౌరి.

'అందుకని? ....'—రఘు.

'నాకో మార్గం కనిపిస్తోంది. ఆమె నేదైనా ఆశ్రమంలో చేర్పించండి అంగవైకల్యం ఉన్నవారందరికీ ఈనాడు ఆశ్రమా లున్నాయి ప్రభుత్వం వారి కోసం ఎన్నో ప్రణాళికల్ని అమలు పెడుతోంది. వారి అభివృద్ధికి దోహదం చేస్తోంది.'

గౌరి అంతా అనేసి అతనికేసి భయంగా చూసింది. మాటల ముసుగుతో నిజాన్ని దాచటానికి ప్రయత్నించినా రఘు గ్రహించకపోడని ఆమెకు బాగా తెలుసు. అతను నవ్వాడు

'నువ్వు అమాయకురాలివి గౌరి! ఆశ్రమాలు మనశ్శాంతి నీయలేవు. ఓ గుడ్డివా డున్నా డనుకో—అతనికి కావలసింది తిండి—బట్ట—కాదు. శాశ్వతంగా ఓ లోపం నిలిచిపోయింది. దాన్ని సరిదిద్దుకోలేడు అందరికీ మల్లే జీవించలేడన్న భయం, నిరుత్సాహం, నిర్జీవత్వం వేధిస్తాయి. అతనిలో ఆశాజ్యోతిని వెలిగించాలి కళ్ళు లేనంత మాత్రాన జీవించటం అతననుకున్నంత దుర్భరం కాదని నమ్మించాలి. అలా ఆశ్రమాలు చేయగలవా? .... ఎన్నటికీ చేయలేవు. నిర్వాహకులు కూడా వార్ని అసహ్యించుకుని హీనంగా చూస్తారు. అందంగా ఉండే స్త్రీలు వస్తే నిర్భయంగా సర్వనాశనం చేస్తారు. చెల్లాయిని ఆ నరకాని కెన్నడూ పంపను'

రఘు ఆగాడు.

'గౌరి! .... నువ్వు నా భాగస్వామినివి కాబోతున్నావు. ఆమె బరువు మనమీదే ఉంటుంది ఒక్కసారైనా విసుక్కోకూడదు. అలా జరిగితే మన మధ్య అనురాగం నిలవదు' అన్న భావన అతని మాటల్లో కనిపించింది గౌరి దా న్నర్థం చేసుకుంది కూడా.

గౌరి ఆ విషయంగురించి ప్రస్తావించటం మానుకుని ఏవో కాలేజీ విషయాలు మాట్లాడి వర్షం తగ్గాక ఇంటికి బయలుదేరింది మెదడు నిండా ఆలోచనలు — రఘును ప్రేమించే ముందు అతని కుటుంబం గురించి తెలుసుకోనందుకు తన్ను తాను నిందించుకుంది అతనితో తన భావి జీవితంగురించి ఆలోచించేసరికి ఆమెకు భయం వేసింది. అతని ప్రేమంతా చెల్లాయి కోసం దాచి ఉంచాడు. ఆ ప్రేమను రుజువు చేసేందుకు తను

'ఆంధ్రసచిత్రవారపత్రిక'లో
ప్రకటనలు మీవ్యాపారాభివృద్ధికి
తోడ్పడుతాయి.

# తరచుగా మూత్రవిసర్జన

చక్కెరతో గాని, చక్కెర లేకుండగాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈ వ్యాధి, తనబంధలో చిక్కినవారిని ఆరోజో కాకపోతే మృత్యువుకు ఆహుతిచేయును. ప్రథమదశలో శారీరక మానసిక క్రియలను యిచ్ఛగించకుండుట, నడుములో నొప్పి, దృష్టిమాంద్యము, తొడల్లో దురద, నరముల బలహీనతలో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు సోరు ఎండుట, దురదలు, కాళ్ళలో వణుకు, మూత్రం తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేకవేలమంది తమబాధలనుండినివారణపొంది మృత్యుకరాళముండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యునానీ వైద్యవిధానం ప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహము, మూత్రంలో చక్కెర తగ్గి పలుమారు మూత్రవిసర్జనచేయుఅవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణయగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్దిసమయములో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై ఇదివరకటికంటే ఎక్కువ వరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషుకరపత్రములు అడిగినవారికి ఉచితముగా పంపబడును.

50 బిళ్ళలఖరీదు రు. 6-75 న. పై. మాత్రమే. పోస్టేజినిమిత్తం రు. 1-6 న. పై. అదనం. (ఒకేసారి రెండు, అంతకుపైగా సీసాలను తెప్పించుకొన్నచో పోస్టేజి ఉచితం.)

(SELLING AGENIS)
Barrys Commercial Corporation
(A. P. W)
27/A, Dhurumtollah Street
CALCUTTA-13

# వెలుగు

కేవలం నీయపడాలి. అంతవరకే తన స్థానమన్న మాట. రఘును చేసుకుని తను నిజంగా సుఖపడుతుందా ? ... తనకు డబ్బు, సంస్కారం, చదువు, హోదా — అన్నీ ఉన్నాయి. ఒకరికోసం తన సుఖాన్నెందుకు త్యాగం చేయాలి ? అనుభవం లేని తన నిర్ణయాలు కరగిపోయాయి

రెండు నెలల్లో అల్లుకున్న ప్రేమలత తెగిపోయింది. గట్టిగా నిట్టూర్చి గబగబ ఇల్లు చేరుకుంది.

ఆ మర్నాటినుండి ఆమె రఘుకేసి చూడలేదు. అతన్నిగురించి ఆలోచించలేదు నీటి ప్రవాహం తిరిగి సమాధిలో మునిగిపోయింది.

* * *

గౌరి తండ్రి ఉన్నట్టుండి, గుండె ఆగి చనిపోయాడు. అతను పైకి బాగా డబ్బున్నట్టు కనిపించి, విలాసంగా బతికినా, చుట్టూ అప్పులే. ఆ సంగతి ఎవరికీ — ఆఖరుకు భార్యకు కూడా తెలియనివ్వకుండా దాచివుంచాడు. మానవుడు 'మరణం', తనదాకా రాదన్న నమ్మకంతో ఉంటాడు. ఆ ధైర్యంతో ఎన్నో కోటలు కట్టి పథకాలు వేస్తాడు. ఆఖరుమెట్టు చేరుకునేసరికి అన్నీ సర్దుకుంటా ననుకుంటాడు. చడీచప్పుడూ లేకుండా వచ్చి మృత్యుదేవత తన్నుకుపోతుంది. అలాగే, గౌరి తండ్రి నిర్మించిన హర్మ్యాలు సగం సగం పునాదిలో ఉండి అతని చావుతో, పూర్తిగా కూడుకున్నాయి.

ఇల్లు, వాకిలీ, ఆస్తి అంతా అయిపోయింది. గౌరి—తల్లి, ఆమె తమ్ముడు—వెయ్యి రూపాయలు, ఆఖరుకు మిగిలింది—కాలేజీ మానేసింది భావి జీవితం గురించి ఎందరో సలహా లిచ్చారు ఏక్ హోస్టెస్, స్కూలు టీచరు, ఆఫీసులో టైపిస్టు హాస్పిటల్ నర్సు

గౌరి ట్రెయినింగ్కై వెళ్ళింది.

ఆవూరు వదిలింది

గతాన్ని మరిచి పోవిధంగా జీవితంలో స్థిరపడింది రఘు ఏమయ్యాడో ఆమెకు తెలియదు. ఏమవుతాడు ? .... బి ఏ పూర్తిచేసి ఎక్కడైనా ఉద్యోగంలో చేరివుంటాడు అతన్ని ప్రేమించి, రెండు నెలల్లో విదలించివేసిన ఉదంతం జ్ఞప్తి కొచ్చేసరికి నవ్వుకునేది. ఆనాటికి అభిప్రాయాలు వేరు మంచి చెడుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలుసుకోలేని రోజులు. అన్నీ సందేహాలే—అనుమానాలే, అసంతృప్తి, ద్వేషం, అనురాగం, అహంకారం అన్నీ నీటిలో చేపల్లా మనసులో పడి కొట్టుకునేవి

అనుభవంమీద జీవిత విధానం నిశ్చితమైంది. రోగులకు సేవచేస్తూ, దిగజారిపోతున్నవారి మనోధైర్యాన్ని నిలబెడుతూ మనసులో చీకటిని తరిమివేసింది తమ్ముడు స్కూలుఫైనలు చదువుతున్నాడు. నాలుగేళ్ళు గడిస్తే అతను ఓ తీరం చేరుకుంటాడు తల్లి అప్పుడప్పుడు తన పెళ్ళి గురించి ప్రస్తావన తీసుకొచ్చినా, పెడచెవిని పెట్టేది. దాని అవసరం దాటిపోయింది.

కాని—

ఆడది పుట్టాక అవివాహితగా ఉండిపోతే సంఘం వూరుకోదు. పేరుకోసం ఎవర్నో ఒకర్ని చేసుకుని తరువాత విరమించివేసినా సరే ఫరవాలేదు దానికి మనిషి మంచి చెడ్డలు, సుఖదుఃఖాలు అక్కర్లేదు. ఏళ్ళ తరబడి అమలులో ఉన్న సూత్రాలకు, ఆచారాలకు కట్టుబడి నడవమంటుంది. దారంమీద నడుస్తూ ఏమాత్రం యిటు ఒరిగినా అఘాతంలో పడాల్సిందే !

'ఆకర్షణ, అనుభూతి, అనురాగం, ఇవన్నీ అందరిలోనూ సమానంగా ఉంటాయికదా? ఈ అమ్మాయి మాత్రం ఇరవై దాటినా పెళ్ళి పెడాకులూ లేకుండా ఎలా ఉంటోంది' . . అయినా నర్సు కదూ ! తెర వెనక కథ మన కెందుకు బాబూ ! . . . ఏ రామాయణమో చదువుకుని ముక్తి సాధిద్దాం' అని వగలు ప్రచారం చేసి, రాత్రిళ్ళు ముసుగు వేసుకుని చప్పుడు కాకుండా అడుగుమీద అడుగు వేస్తూ రహస్యశోధన సాగిస్తుంది. అణువంత అవకాశం దొరికితే కొండంత చేసి ప్రచారం చేస్తుంది.

గౌరి ఎదుర్కొన్న మొదటి ప్రశ్న ఇది.

ఓనాడు మధ్యాన్నం వెంటనే ఇంటికి రమ్మని గౌరికి కబురు వచ్చింది.

ఆమె ఇల్లు చేరుకునేసరికి తమ్ముడు పడుకున్నాడు. అతని కాళ్ళకు కట్లు.

'సైకిలుమీద వెడుతూ లారీని ఢీకొన్నాడట.... కాలు విరిగింది' అంది అమ్మ.

గౌరి ఏడవలేదు. విఘాతాన్ని తట్టుకునే మనస్థయిర్యాన్ని ఆమె ఎన్నడో అలవర్చుకుంది.

తమ్ముణ్ణి హాస్పిటల్లో జాయిన్ చేశారు. గౌరి స్వయంగా శుశ్రూష చేసింది. ఎముక విరిగినందున ఆపరేషన్ జరిగింది. ఓ కాలు తీసేసి కొయ్య కాలు తగిలించారు. అతను కుంటివాడై పోయాడు. స్కూలుఫైనలు పూర్తికాగానే, ఎక్కడికీ బయటకు వెళ్ళకుండా ఇంటోనే కూర్చున్నాడు కాలేజీలో చేరి చదవమంది గౌరి.

'అక్కయ్యా ! ... నేను చదవను. అందరూ నన్ను చూసి నవ్వుతారు. నేను కుంటివాణ్ణి. ఇలా ఎంతకాలం బతకను ? నా కెక్కడా ఉద్యోగం కూడా దొరకదు.. రైలుక్రింద పడి చచ్చిపోతాను' అని గట్టిగా ఏడ్చాడు

గౌరి సమాధానం చెప్పలేదు. పువ్వులు పూసే సమయంలో అందమైన పూలమొక్కను మొదలంట నరికివేసినట్టయింది అతని భవిష్యత్తు గురించి ఆలోచించి ఒడ్డు చేరుకోలేక పోయింది. అంతరించిన విషాదం మళ్ళీ తలెత్తింది

ఎవరో కిస కిస నవ్వారు.

గౌరి ఉలిక్కిపడి చుట్టూ చూసింది. . . . ఎవరూలేరు. . అంతా తన భ్రమ . . కాదు. మళ్ళీ అట్టహాసంగా అదే నవ్వు. ఈసారి రఘు ఎదురుగా కనిపించాడు చేతులు రెండూ వెనక్కు కట్టుకుని విరగబడి నవ్వుతున్నాడు.

"గౌరి ! . . . .ఎందుకలా బాధ పడతావ్? నువ్వుండగా నీ తమ్ముడికి ఏ లోపమూ వుండదు." అన్నాడతను.

"కాదు. . . .అతను మనసు విరిగి ప్రాణాలు తీసుకుంటాడని భయంగావుంది."

"మరేం భయంలేదు. అతన్నేదైనా ఆశ్రమంలో చేర్పించు. అంగవైకల్యంవున్నవారందరికీ ఈవాడు ఆశ్రమా లున్నాయి. ప్రభుత్వంవారికోసం

ఎన్నో ప్రణాళికల్ని అమలు పెడుతోంది. వారి అభి వృద్ధికి దోహదం చేస్తోంది."

గౌరి నవ్వింది.

"మీకు తెలియదు రఘు ! . . . ఆశ్రమాలు మనశ్శాంతి నీయలేవు. ఓ కుంటివాడున్నాడను కోండి. అతని క్కావలసింది తిండి—బట్ట—కాదు. శాశ్వతంగా అతనికాలుకుంటిదైంది—దాన్నిసరిదిద్దుకో లేడు. అందరికీ మల్లే జీవించలేడన్న భయం, నిరు త్సాహం, నిర్జీవత్వం వేధిస్తాయి. అతనిలో ఆశా జ్యోతిని వెలిగించాలి. కాళ్ళు లేనంత మాత్రాన జీవిం చటం అత ననుకున్నంత దుర్భరంకాదని నమ్మించాలి. అలా ఆశ్రమాలు చేయగలవా ? . . .ఎనిన్నటికీ చేయలేవు. . . .తమ్ముణ్ణి ఆ నరకాని కెన్నడూ పంపను."

"అలాగా ! . . . ఈ నాటికి నిజం తెలుసు కున్నావు...మరి చెల్లాయినిమాత్రం ఆశ్రమానికి పంపమన్నావు కదూ?" అని గద్దించాడు రఘు.

గౌరి చేతులతో ముఖం కప్పుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. తెలియక అమాయకత్వంతో చేసిన పొర పాటుకు ఈనాడు తనకు లభించిన శిక్ష ! . . .

ఆమెజీవితం యాంత్రికంగా నడచిపోతోంది. రఘుని కలుసుకుని తన తప్పిదానికి క్షమాపణ చెప్పు కోవాలనిపించేది. తల్లి మాత్రం ఆమె పెళ్ళి గురించి ప్రస్తావిస్తూనే వుంది.

"నేను నా సుఖం చూసుకుంటే, తమ్ముడి మాటే మిటి?. . . .అతను నాతో ఎప్పుడూ వుండవల సిందే! అతనికోసం నేను ఏ త్యాగమైనా చేస్తాను' అంది గౌరి.

"అంటే, నిన్ను చేసుకునేవాడు తమ్ముణ్ణి కూడా తనతో వుంచుకోవాలన్నమాట. బాగానే వుంది !" అని మధనపడేది తల్లి. .

"అవును. . . నా అభిప్రాయం అంతే ! ఓనాడు రఘు కూడా అలాగే అన్నాడు' అనుకుంది గౌరి.

* * *

ఏడు గంటలైంది.

గౌరి దుస్తులు మార్చుకుని ఇంటికి బయలు దేరింది.

"ఏ భగ్న ప్రేమికుడు వస్తాడేమో !. . . . కాస్త ఆగు—" అని నవ్వింది దేవకి.

గౌరి విషాదంగా నవ్వి మెట్లు దిగసాగింది. . . ఆఖరిమెట్టుమీదవుండగా రఘు ఎదురుపడ్డాడు. ఆమె గుండెలు గబగబ కొట్టుకున్నాయి.

"సిస్టర్. . . .మా అమ్మకెలావుంది ? . . . . క్షమించండి ! మీరు డ్యూటీ ముగించుకుని వెడు తున్నారు గామోలు!" అన్నాడు.

"మరేం భయంలేదని చెప్పానుగా !. . . . రెండుసార్లు మీ గురించి అడిగింది. అన్నట్టు సరిగ్గా ఏడింటికి వచ్చేశారే ! ... .వెళ్ళి చూడండి'"

ఇద్దరూ కదలక మౌనంగా నిలబడ్డారు. సన్ని హితంగావున్న ఇద్దరు వ్యక్తులు పూర్తిగా అపరి చితులైనట్టు ఎంతకాలం నటించగలరు?

"రఘు ! . . . .నేను మీకు గుర్తున్నానా?..... అడిగింది [illegible] గౌరి.

'గౌరి ! . . . [illegible] మనదృష్టి కోణాలు వేరయ్యాయి. ఒకానొక విషయంలో అభి ప్రాయభేదం ఏర్పడింది. అంత మాత్రంచేత మనం ఒకర్నొకరు ద్వేషించుకో నవుసరంలేదు. నీ కిష్టం లేని పని చేయమని నే నెన్నడూ అనలేదు. నువ్వే నన్ను తప్పుగా అర్థం చేసుకుని స్నేహలతను తుంచివేశావు. . . నువ్వనుకున్నంత సంకుచిత మన స్తత్వం కాదు నాది.

"మీ నాన్నగారు పోయాక నువ్వు నర్సయ్యా వని తెలుసు. . . .ఎన్నోసార్లు నిన్ను కలుసుకుని పూరడిద్దామనుకున్నానుకాని, నీలో పరిపూర్ణత్వం కోసం ఎదురు చూశాను. . . .మీ అమ్మ, తమ్ముడు కులాసాయేనా?"

గౌరి ఆశ్చర్యపోయింది. సిగ్గుపడింది. మంచి తనం అతనిలో వెన్నముద్ద. ఏమాత్రం వేడి తగి

---

పెళ్లిళ్ల పేరయ్యాను వెంట పెట్టుకొని పెళ్ళికూతుర్ని చూట్టానికి బయలుదేరాడు ఒక పెళ్ళికొడుకు. పెళ్ళికూతుర్ని చూచిన తర్వాత పెళ్ళిళ్ళ పేరయ్య చెవిలో మెల్లగా ఇలా అన్నాడు

పె. కొడుకు - ఇంత లావుగా ఉందేమయ్యా! కాళ్లు దెయ్యపు కాళ్ళు. పొట్ట బాన పొట్ట. మొఖం అంత భయం కరంగా వుంది.

పె. పేరయ్య:-- చూడు నాయనా! నీవు చెప్పదల్చుకున్న దేదో గట్టిగానే చెప్పు. ఎందు కనగా ఆమెకు చెముడు కూడానూ.

కె. అప్పారావు (రంగూన్)

---

లినా కరిగిపోతుంది. అతన్నిగురించి తన అభి ప్రాయాలన్నీ మార్చుకోవాలి. అతను గంభీరమైన పెద్ద పర్వతమైతే, అతనిముందు తనొక యిసుక రేణువు. . . .

'నన్ను క్షమించండి. . . .చేసిన పొరపాటుకు నేను పశ్చాత్తాపపడుతూనే వున్నాను. నా జీవితాన్ని చేతులార నేనే ధ్వంసం చేసుకున్నాను.

'అదేమిటి గౌరి ? . . . .అలా దిగజారిపోతా వెందుకు ? ధైర్యంగావుండు. నీలో నిండుతనం నిలిచిందనుకున్నానుగాని. . . .జీవితంలో సుఖం కంటె దుఃఖమే ఎక్కువ. ఎదురుగాలుల్ని ఎదుర్కొని నిల వటంలోనే తృప్తి, ఆనందం, గర్వం వున్నాయి. [illegible] . . మీ తమ్ముడు పాపం ! . . .

"ఇంక నన్ను బాధ పెట్టకండి—నాకు తగిన శిక్ష దొరికింది—" అంటూ గబగబ కదలిపోయింది.

పొంగి పొరలి వస్తున్న ఏడుపును అతి కష్టంమీద ఆపుకుంది. ఆవేదనలో కళ్ళు రెండూ ఎరుపెక్కాయి. అంతా శూన్యంగా కనపడింది గాఢాంధకారం—మిణుకు మిణుకు మంటున్న దీపం పట్టుకుని రఘు మాత్రం ఎక్కడో దూరంగా కనిపించి రమ్మం టున్నాడు. వెళ్ళవచ్చునో కూడదో తెలియదు..... కాంపౌండుదాటి బయటకు రాగానే డాక్టరు నర సింహం బంట్రోతు కనిపించాడు.

'మిమ్మల్ని డాక్టరుగారు వెంటనే రమ్మన్నారు. చాలా అర్జంటు' అన్నాడు.

'ఎందుకు?. . . .' అని విసుక్కుంది గౌరి.

'ఏమో ! . . . .నాకేం తెలుసండి?' అని మరీ విసుక్కున్నాడతను.

"సరే ! . . . .నువ్వు పో ! . . .నేను వస్తాను' అతన్ని పంపివేసి నెమ్మదిగా నడవసాగింది.

మనసంతా బరువుగా వుంది. తమ్ముడు కుంటి వాడు కావటంతో నరసింహం దగ్గర నర్సుగా చేరింది. అదనంగా యాభై రూపాయలు వచ్చేవి. మనసుకు, శరీరానికి విశ్రాంతి లేకపోయినా, యం త్రంలా పనిచేసి బాధల్ని మర్చిపోవటంలో ఓ కొత్త రకం ఆనందం కనిపించింది. నరసింహం ఇల్లు చేరు కునేసరికి ఎనిమిదైంది.

"కాలింగ్ బెల్" నొక్కబోయి, సంభాషణవిని ఆగింది.

"మీ రిప్పుడు బయటికి వెళ్ళటానికి వీల్లేదు. వంట్లో బాగా లేదని డిస్పెన్సరీకి వెళ్ళటం మాను కున్నారు. ఇంట్లో కుదురుగా కూర్చోక ఆ నర్సు ముండతో షికారెందుకు ?

నా కళ్లెదుట ఇదంతా జరుగుతుంటే, నేను చూస్తూ వూరుకోలేను. ముందు నా కేదైనా విష మిచ్చి చంపి, మీ యిష్టం వచ్చినట్టు తందనా లాడండి. . . .నేను బతికుండగాకాదు!" అనరిచింది నరసింహం భార్య.

"నువ్వు పొరబడుతున్నావు. . . .ఏదో అర్జంటు కేసుంది. అందుకని వెడుతున్నా"

'మీరు ఒక్కరే వెళ్ళక, పని కట్టుకుని దాన్ని కూడా ఎందుకు తీసికెళ్ళాలి?'

'ఆ పేషంటు ఆడది. . . .అందుకని'

అలా ఇద్దరు వాదించుకున్నారు.

ఎవరిదో చెంప ఛెళ్ళుమంది

'నా యిష్టం వచ్చినవారితో తిరుగుతాను. వందమంది నర్సుల్ని వెంటబెట్టుకుని శ్రీ కృష్ణ మూర్తిలా సుఖిస్తాను......నీకు విడాకు లిస్తాను దాన్నే పెళ్ళి చేసుకుంటాను. దిక్కున్నచోట చెప్పుకో" అన్నాడు ఆఖరు వాక్యంగా నరసింహం

గౌరి గడగడలాడింది. నరసింహం మంచివాడు. అతని మాటల్లో నిజంలేదని ఆమెకు బాగా తెలుసు. జంతువుతో 'లాజిక్' పనికిరాదని సహనాన్ని కోల్పోయి అన్నమాటలివి. . . .అయినా ఆమె ప్రచారం ప్రారంభిస్తే తన బతుకేంగాను ? . . . .అంతే కాదు. నరసింహానికి చెడు బుద్ధి ఎందుక్కాగ కూడదు?

తలుపు తటాయిన తెరచుకుని నరసింహం బయ టకు వచ్చాడు.

గౌరిని చూసి విస్తుపోయి ఆగిపోయాడు.

"డాక్టరుగారూ ! . . . నా కివాళ వంట్లో బాగా లేదు. . . .నేను ఇంటికి వెడుతున్నా—' అంది గౌరి

"అయ్యయ్యో ! . . అలాంటప్పుడు ఇంత దూరం ఎందుకు నడచి వచ్చావ్ ? . . .బంట్రోతుతో చెబితే చాలుగా !" అని జాలిపడ్డాడు నరసింహం.

గౌరి ఇల్లు చేరుకునేసరికి తొమ్మిది కావస్తోంది. ఇంటిముందు కారు నిలబడివుంది. మొదట్లో ఆశ్చర్యపోయినా, దగ్గరకు వచ్చాక అది చలపతి కారని తెలిసింది. అతను శ్రీమంతుడు. విలాస పురుషుడు.

'హలో గౌరి ! . . . .నీ కోసం ఎంత సేపట్నుంచి ఎదురు చూస్తున్నానో తెలుసా ? ...... త్వరగా అన్నం తినిరా. అలా ఓమారు షికారు వెడదాం—"

గౌరి చలపతి కళ్ళలోకి చూసింది. అతని కారులో రెండుసార్లు హాస్పిటలుకు వెళ్ళినందకు ఫలితం ! . . . .క్రమంగా తనకు దగ్గరై అందాన్ని నమిలి మింగివేయాలన్న ఆకాంక్ష కళ్ళనిండా కదలింది. హాస్పిటల్లో నర్సుగా కుదిర్చింది అతనే—నరసింహంతో పరిచయం చేసింది అతనే—అందుకు ప్రతిఫలంగా అతన్ని ఆనందింప జేయాలిగామోలు! చేతి వ్రేళ్ళకు తళతళమనే వుంగరాలు—సిల్కు షొక్కా మెడలో బంగారు గొలుసు—చేతికి బంగారు చెయినున్న రిస్టువాచీ—అతన్ని ప్రతి యువతి ప్రేమిస్తుందన్న భ్రమ కామోలు . . .

"నాకు వంట్లో బాగా లేదండి . . . మీరు వెళ్ళచ్చు' అనేసి చరచర ఇంట్లోకి పోయింది.

"ఆయన పిలుస్తుంటే వెళ్ళకూడదటే ?...... ఒకనాడు పుస్తె కట్టినా కట్టవచ్చు—"

గౌరి తల్లికేసి చురచుర చూసింది అమ్మ కూడా ఆశ—

తమ్ముడు కిటికీ దగ్గర కూర్చుని శూన్యంలోకి చూస్తున్నాడు బయట కారు కదలిపోతున్న చప్పుడు వినిపించింది.

ఆకలి లేదంటూ పడుకుంది గౌరి ఆవేదన తీరే వరకూ వెక్కి వెక్కి ఏడ్చింది. ఆమె చుట్టూ తోడేలు మనుష్యులు—దుష్ట శక్తుల విలయ తాండవం—తన అందం తనకు శత్రువు!

నర్సుగా ఆశగా చూసి నవ్వుతాడు. నరసింహం భార్య తనమీద కక్ష కట్టి భస్మం చేస్తుంది చలపతి వంకర నవ్వుతో తన్ను వశపర్చుకోటానికి యత్నిస్తాడు. వీళ్ళందర్నీ ఎదిరించలేని అబల తను! అందరితోనూ నవ్వుతూ, మంచిగా వుండాలి. వీటితో వున్నంతవరకూ మొసళ్ళతో పోరాడి గెలవటం ఎలాగూ సాధ్యంకాదు కనక, కవీపం తప్పించుకోటమైనా అలవర్చుకోవాలి—కాని ఆ మొసళ్ళు మౌనం గ్రహిస్తాయి. నమిలి మింగివేస్తాయి.

# వెలుగు

ఇలా ఎంతకాలం గడప గలుగుతుంది ? . . . .

తమ్ముడి కొయ్యకాళ్ళు 'టక్కు—టక్కు' మని నడచిపోయాయి

గౌరి గుండెలు గడగడ లాడాయి. తమ్ముడి భవిష్యత్తును ఎలా చిత్రించటం?

అతనికి విడుదల ఎప్పుడు? తనకు రఘు కావాలి కాని, అతని గుడ్డి చెల్లెలు అక్కర్లేదు—అలాగే అందరికీ తను కావాలికాని, కుంటి తమ్ము డక్కర్లేదు . . . .పెద్ద మేడ—కారు—సిరిసంపదలు—షికార్లు — ఎప్పుడూ గిలిగింతలు పెడుతూ, చిలిపిగా కబుర్లు చెబుతూ దగ్గరగావుండేభర్త!.. ఇవన్నీ తెలువు నలువులు తెలియనికాలంలో కోరుకున్న కోరికలు.

---

ఆఫీసరుగారు అప్పటికి రెండు రోజుల్కితం చేరిన కొత్త గుమాస్తాను పిలిచి:

మిస్టర్, ఈ కాగితంలో ఉన్న రిఫరెన్సు 1950 సంవత్సరం ఫైలులో ఉంటుంది. అది స్టడీచేసి "డ్రాఫ్టు పుటప్" చేయ్.

గుమాస్తా:- అప్పటికి నేను ఉద్యోగంలో లేను సార్!

కొల్లా సాంబశివరావు (గుంటూరు)

---

ఈనాడు వాటిమీద తన కాశలేదు అర్థం చేసుకోగల హృదయం కావాలి తనకు— అంతే.

ఏదో ఆవేశం ఆమె నావరించింది.

గబగబ లేచి టేబులుముందు కూర్చుని ఉత్తరం రాయసాగింది.

"నేను జీవితాన్ని అర్థం చేసుకున్నా—అంటే పూర్తిగాకాదు—కొంతవరకే — మానవుడి అభిప్రాయాలు ఏనాడూ స్థిరంగా వుండవని బాహ్య శక్తులకులోనై మారతాయని. అనురాగం ద్వేషానికిలోనై ఎక్కడో దాక్కున్నా, తన దీన స్థితికి పరితపిస్తూనే వుంటుంది. పొరపాటు తెలిసిరాగానే ద్వేషానికి స్థానం వుండదు—అంతటా అనురాగం అలుముకుంటుంది . . . నా తప్పిదాన్ని తెలుసుకున్నా. మీ మనసు బాధ పెట్టినందుకు క్షమించండి. . . వెలుగుకోసం మీమీదే ఆధారపడుతున్నా—"

ఆవేశం తగ్గింది. అంతకంటె నిలా నివరించి రాయాలో ఆమె కర్థం కాలేదు ప్రశాంతంగా ఓసారి తను రాసిన ఉత్తరం చదువుకుంది. మడిచి కవర్లో వుంచింది. గుండెలమీద వుంచుకుని తృప్తిగా నిద్రపోయింది

ఆ మర్నాడు నరసింహం డిస్పెన్సరీకి వెళ్ళలేదు. హాస్పిటలుకు వెళ్ళి వుత్తరం దేవకి కిచ్చింది

'ఆ ముసిలావిడ కొడుకువస్తే మర్చిపోకుండా ఇవ్వాలి. జవాబు రాసిస్తే పుచ్చుకో ఇవాళ్టికి నేను డ్యూటీకిరాను రేపుదయం కలుసుకుంటా!

దేవకి కొంటెగా నవ్వుతూ, "భగ్న ప్రేమికుణ్ణి సామాన్య వ్యక్తిగా మార్చ దల్చుకున్నావన్న మాట!" అంది గౌరి జవాబు చెప్పలేదు.

* * *

ఉదయం గౌరి రాగానే దేవకి రఘు ఉత్తరం అందించింది.

ఆసక్తితో విప్పి చదువుకుంది.

"నీ ఉత్తరం చదువుకుని ఎంతో ఆనందిస్తున్నా! ఈనాటికి నీలో పరిపూర్ణత్వం కలిగింది. స్వతంత్రంగా బతికే శక్తి నీలో పరుగెడుతోంది . .

మన ప్రేమను తియ్యటి జ్ఞాపకంగా వుంచుకుందాం. మన జీవితాలు బాధ్యతలతో పెనవేసుకుపోయాయి. నీకు నీ తమ్ముడు—నాకు నా చెల్లెలు. వాళ్ళకు శుశ్రూషచేస్తూ, కనిపెట్టుకునుండటంలో ఆనందంలేదూ?. . . .ఒక వ్యక్తి రెండు లక్ష్యాలతో జీవించలేడు నీ మూలంగా ఎందరో రోగులు మనో ధైర్యాన్ని నిలబెట్టుకో గలుగుతున్నారు సంసారంలో మునిగితే వచ్చేదేముంది? జీవితపు లక్ష్యం అదొక్కటేకాదు. అహంకారం—అసహ్యత—అసూయ—ప్రతీకారం — అన్నింటికీ దూరంగావుండే జీవితాన్నేమనం ఎన్నుకోవాలి.

నీ చుట్టూ విషపు మొక్కలు మొలుస్తున్నాయని నాకు తెలుసు. భయంతో ఈ లోకాన్ని, ఈ మనుష్యుల్ని వదలి ఎక్కడకు పారిపోలేవు. మంచిగా, తెలివిగా నడుచుకుంటే ఆ మొక్కలే గులాబీలు పూస్తాయి.

నేను రాసిన విషయాలన్నీ గుర్తుంచుకుని ఆత్మ నిగ్రహాన్ని అలవర్చుకుంటే నీ లక్ష్యం—మానవుడి ఒక్కటే లక్ష్యం—అదే సుఖంగా, తృప్తిగా జీవించటం—తప్పకుండా నెరవేరుతుంది—అధైర్యపడకు—!

గౌరి నిట్టూర్చింది.

ఆమెలో ఆశాభంగం లేశమైనాలేదు.

దేవకి ఆమె కళ్ళలో వెలుగును చూసి ఆశ్చర్యపోయింది.

గౌరి కళ్ళముందు ప్రతి వస్తువు, ప్రతి జీవరాశి కొత్త వెలుగుతో, కొత్త రంగులో కనిపించాయి.

ఆమెలో అశాంతి మరి లేదు. ★